


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

ఆదివారం 18 జనవరి 2026 పేజీలు 06




## పారదర్శకంగా మున్సిపల్ వార్డుల

# రిజర్వేషన్ ప్రక్రియ

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో 30 వార్డులకు



డెడికేషన్ కమిషన్ కేటాయింపు ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలకు కేటాయించిన వార్డులను లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని, షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళలకు 50 శాతం సీట్లను మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వార్డుల మహిళా రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తి...జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి జనవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి, జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వార్డుల మహిళా రిజర్వేషన్లను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరారు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పాల్గొని, మున్సిపాలిటీలలో వార్డుల



వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ, లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను ఎంపిక చేశారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం సిపెక్ సర్వే జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నట్లు వివరించారు. ప్రక్రియను మొత్తం పకడ్బందీ వీడియోగ్రాఫ్ పర్యవేక్షణలో నిర్వహించామని వివరించారు. ఈ మహిళా రిజర్వేషన్ల ఖరారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను

# వెంటనే పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా




కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ( మిగితా...2లో )



## జిల్లాలో మున్సిపల్ వార్డుల

# రిజర్వేషన్ల ఖరారు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జనవరి 17, సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల



ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల

# నిర్మాణ స్థల పరిశీలన

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్ :**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని వాంకిడి మండలం బెండార గ్రామంలో గల ప్రభుత్వ స్థలాన్ని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం కొరకు పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపడుతుందని తెలిపారు. గురుకులంలో విశాలమైన గదులు, పాఠశాల భవనాలు, క్రీడాస్థలం ఏర్పాటుకు సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం ఉంటుందని, సర్వే అధికారులు, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి అధికారులు వెంటనే స్థలానికి హద్దులు నిర్ధారించి చదువును చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం త్వరలోనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య, సాంకేతికత, నైపుణ్యతతో కూడిన శిక్షణ లభిస్తుందని తెలిపారు. భవన నిర్మాణాలు చేపట్టి వచ్చే విద్యా సంవత్సరం అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, వాంకిడి మండలాల తహసిల్దార్లు రియాజ్ అలీ, కవిత, వాంకిడి సర్వేయర్లు పుల్లం రామకృష్ణ, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి ఇంజనీర్ కిరణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నా భారత్ - నా ఓటు"

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 17, సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని



జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ - నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా..2లో )

సూర్య www.suryaa.com



### నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను

# వెంటనే పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 19 వ తేదీ నుంచి 23 వ తేదీలలో అయిదు రోజుల పాటు నిర్మల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పోయిన సంవత్సరం నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందామని అన్నారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మల్ ఉత్సవాల వేదిక ద్వారా ఆవిష్కరించామని, ఈ సంవత్సరం కూడా రెట్టించిన ఉత్సాహంతో అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఎన్టీఆర్ స్టేడియం సుందరీకరణ పనులు, తదితర ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని సూచించారు. హెల్మెట్ ధరించి, నిర్మల్ ఉత్సవాలకు హాజరయ్యే ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ రుసుము పూర్తిగా రాయితీ ఉంటుందని అన్నారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మల్ ఉత్సవాలకు ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానాలు అందించాలని అన్నారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఈఓ భోజన్న, డివైస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డివో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కన్నీటి వ్యధ తిరేదేన్నాడో ఏండ్లు గడుస్తున్నా అందని ఆసరా

### - చదరం సర్టిఫికెట్ జారీ అయ్యి, ఆరేళ్లు గడుస్తున్న అందని పెన్షన్
### - అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న దివ్యాంగులు
### - పెన్షన్ అందించి ఆదుకోవాలని వేడుకుంటున్న దివ్యాంగులు

**సారంగాపూర్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

సదరం సర్టిఫికెట్ పొంది ఆరేళ్లు గడుస్తున్నా,పెన్షన్ మాత్రం అందడం లేదని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులు వాపోతున్నారు,నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు పెన్షన్ రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,ప్రభుత్వ కార్యాలయాలు,అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినప్పటికీ,పెన్షన్ మాత్రం రావడం లేదని,పెన్షన్ రాకపోవడంతో నెలవారి మందుల ఖర్చులు,కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,తమగోడును అర్థం చేసుకొని అధికారులు పెన్షన్ అందించాలని,దివ్యాంగులు వేడుకుంటున్నారు. ఉన్నత విద్యాభ్యాసం చేసి కుటుంబానికి ఆర్థికంగా బాసటగా నిలవాలని భావించిన,విధి వక్రీకరించడంతో,మండలంలోని మలక్ చించోలి గ్రామానికి చెందిన ర్యగల దివిజ కు అనారోగ్యంతో వెన్నుపూసలో సమస్య ఏర్పడి నడవలేని స్థితికి చేరుకుంది. కుటుంబ సభ్యుల సహాయంతో సదరం సర్టిఫికెట్ కు దరఖాస్తు చేసుకోగా నాలుగు సంవత్సరాల క్రితం సదరం సర్టిఫికెట్ వచ్చింది. డాక్టర్లు పరీక్షించి ఆమెకు 60 శాతం మేర వైకల్యం ఉన్నట్టు నిర్ధారించి,జీవిత కాలం చెల్లుబాటు అయ్యేలా సర్టిఫికెట్ అందించారు. ఆయన ఆమెకు ఇప్పటివరకు పెన్షన్ మాత్రం అందలేదు. పెన్షన్ పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నా అధికారులు మాత్రం కరుణించడం లేదని,గ్రామ,మండల స్థాయి అధికారులతో పాటు కలెక్టర్ కార్యాలయంలో పెన్షన్ కోసం అర్జీ అందించిన,ఇప్పటికింకా పెన్షన్ అందడం లేదని,అధికారులు స్పందించి పెన్షన్ అందించాలని,విజ్ఞప్తి చేశారు.

### ఇప్పటివరకు మూడుసార్లు సదరం సర్టిఫికెట్ను రెన్యువల్ చేసుకున్నాను.. ..దండుగుల పోశెట్టి,

ఆరేండ్ల క్రితం జరిగిన ఒక ప్రమాదంలో దండుగుల పోశెట్టికి తన రెండు కాళ్ళను కోల్పోయి వెన్నుపూసకు తీవ్రంగా గాయమై,మంచానికె పరిమితం అయిపోయాడు. కాలకృత్యాలు తీర్చుకునేందుకు కూడా ఇతరుల సహాయం తీసుకునే దుస్థితి నెలకొంది. కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం జరగడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సదరం సర్టిఫికెట్ తీసుకొని ఆరు సంవత్సరాలు గడిచిపోయిందని,ఇప్పటివరకు మూడుసార్లు సదరం సర్టిఫికెట్ను రెన్యువల్ చేసుకున్నానని,సర్టిఫికెట్ వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు పెన్షన్ అందుతుందని ఆశాభావంతో ఉన్నానని అయిన ఇప్పటి వరకు తనకి ఇంకా పెన్షన్ అందడం లేదని,ఆవేదన వ్యక్తం చేశారు. తను అనారోగ్యంతో మంచానికే పరిమితం అయిపోవడంతో కుటుంబా ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిపోయిందని,తమ దినస్థితిని అర్థం చేసుకొని,అధికారులు నాయకులు స్పందించి,తమకు పెన్షన్ అందించాలని వేడుకుంటున్నారు.





### నా భారత్ - నా ఓటు"

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతరత్రా శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని అన్నారు.

### మున్సిపల్ ఎన్నికల్లో

# జనసేన పార్టీ పోటీ

### - యువతకు, మహిళలకు ప్రాధాన్యత
### - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డీనేటర్ మంతెన సంపత్ కుమార్ స్పష్టీకరణ




**బెల్లంపల్లి, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల్లో బెల్లంపల్లి మున్సిపాల్టీలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ మంతెన సంపత్ కుమార్ తెలిపారు. శనివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కోల్బెల్ట్ ప్రాంతంలో జనసేన పార్టీకి ప్రజల్లోఎంతో ఆదరణ ఉందని తెలిపారు. జన సైనికులకు టికెట్లు ఇచ్చేందుకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సన్నద్ధమవుతున్నట్లు సంపత్ కుమార్ వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకే పార్టీ అధిష్టానం ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు. జన సైనికులకు టికెట్లు ఇచ్చే విషయంలో వ్యూహరచన చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు మంచిర్యాల కార్పొరేషన్ లో కూడా జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆయన వివరించారు. ఎన్నికల్లో తమ పార్టీ యువతకు, మహిళలకు తగు ప్రాధాన్యతని ఇస్తుందని పేర్కొన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ 34 వార్డుల్లో జన సైనికులు పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 మున్సిపల్ వార్డు స్థానాలను జనసేన పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. జన సైనికులను రాజకీయ నాయకులుగా చేసేందుకు తమకు అవకాశం వచ్చిందని సంపత్ కుమార్ వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ బలాన్ని నిరూపిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేన రాష్ట్ర యూత్ అడహాక్ కమిటి సభ్యుడు మాయ రమేష్, విద్యార్థి విభాగం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆవుల సాగర్, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు సలిగంటి శ్రీనివాస్, మేకల పవన్ కళ్యాణ్, ముడుపు ప్రణయ్, శనిగారపు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రత మన బాధ్యత అంశంపై

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**సారంగాపూర్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

రోడ్డు భద్రత మన బాధ్యత అనే అంశంపై మండలంలోని బీరవెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న,పోలీస్ సిబ్బంది ఆకాష్, ప్రణీత్ రెడ్డి,వినీల్,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని

# పరిశీలించిన ఎంపీడీఓ

**పెంచికల్‌పేట,జనవరి17,సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆల్బర్ట్ శనివారం బొంబాయిగూడ గ్రామ పంచాయితీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరగా ప్రారంభించాలని, పనులు ప్రారంభించినవారు ఇళ్ల కట్టడాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఆల్బర్ట్ ఆదేశించారు. ఈ ఇళ్ల ద్వారా పేదలకు ఆసరా అవుతుందని, నిర్మాణ పనులు రాయితీలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి మహేందర్, పంచాయితీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.



### ఈనెల 18న కుమ్మరుల

# ప్రజా ప్రతినిధులకు సన్మానం

**జన్నారం, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్ :**



ఇటీవల జరిగిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో గెలిచిన కుమ్మరి కులస్తులను ఈనెల 18న హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశంలో సన్మానించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం మాజీ గౌరవాధ్యక్షులు కోడూరు చంద్రయ్య తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన కుమ్మరి కుల సర్పంచులు, ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు సన్మానం చేయడం జరుగుతుందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మండలాల నుంచి గెలిచిన కుమ్మరి ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## సర్పంచ్ సొంత నిధులతో
# గ్రామాభివృద్ధి





**తిర్యానీ సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య తన సొంత డబ్బులతో రామాలయం చౌరస్తాలో హైమాక్స్ లైట్స్ పెట్టించారు ఈ సందర్భంగా సర్పంచ్ కిష్టయ్య మాట్లాడుతూ గంభీరావుపేట అభివృద్దె ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తానని ఏ చిన్న కష్టం వచ్చినా ప్రజల మధ్య ఉంటానని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని ఆయన చెప్పారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు అనిల్ అన్న యువ సైన్యం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ట్రాఫిక్ రూల్స్ పై వ్యాస రచన పోటీ

**ఖానాపూర్ టౌన్ ,జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్ మస్కాపూర్ పాఠశాలలో ఎస్.ఐ. రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్




రూల్స్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. అనంతరం ఎస్సై రాహుల్ గైక్వాడ్ ట్రాఫిక్ రూల్స్ పై మాట్లాడినారు. మైనర్లు డ్రైవింగ్ చేయవద్దని విద్యార్థులకు తెలిపినారు. త్రాగి డ్రైవింగ్ చేసిన, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేసిన, ద్విచక్ర వాహనంపై ఇద్దరికంటే ఎక్కువ వెళ్లిన కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జాడి శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్కారు సంక్షేమం గ్రామాల వరకూ

## - కోసు పటేల్ గూడలో బాండ్ పత్రాల పంపిణీ

**సిరికొండ, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**



గ్రామీణ ప్రజల జీవనోపాధికి ఊతమివ్వాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రభావం చూపిస్తున్నాయి. సిరికొండ మండలంలోని సుంకిడి గ్రామపంచాయతీ పరిధిలోని కోసు పటేల్ గూడలో శనివారం జరిగిన బాండ్ పత్రాల పంపిణీ కార్యక్రమం ఈ విషయాన్ని మరోసారి చాటిచెప్పింది. గ్రామ పటేల్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిన బాండ్ పత్రాలను అందజేయడంతో ప్రజల్లో సంతోషం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తమ అవసరాలను గుర్తించి ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు ఇంటింటికీ చేరుతుండడమే విశేషమన్నారు. ముఖ్యంగా గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, త్వరలో గ్యాస్ సిలిండర్ రూ.500కు అందుబాటులోకి రావడం వంటి పథకాలు కుటుంబాలకు ఊరటనిస్తున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి దోహదపడుతున్న ఈ చర్యలు ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజీ, దేవరి కుమరం జంగుబాపు, కోరేంగ వాగు, కుమరం కోసేరావ్, రాజ్ గోండు సేవా సమితి మండల అధ్యక్షుడు కుమరం యాదోరావ్, లింబరావ్, జంగు, మారుతి, లక్ష్మణ్, ఆనంద్ రావు, చందు, సూర్యబాన్, రమేష్, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ప్రజా బాట

**దస్తురాబాద్, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యుత్ ను సురక్షితంగా వినియోగించినప్పుడే ప్రమాదాల నుంచి ప్రాణాలు ఆస్తులను రక్షించుకోవచ్చని విద్యుత్ శాఖ ఖానాపూర్ అసిస్టెంట్ డివిజన్




ఇంజనీర్ తూముల శ్రీనివాస్ తెలిపారు. దస్తురాబాద్ మండలంలోని మున్యాల్ గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం రోజున ప్రజా బాట కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు గృహజ్యోతి పత్రాలను పంపిణీ చేసారు. విద్యుత్ సమస్యలు ఎదురైతే ఆలస్యం చేయకుండా అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ కట్కూరి లలిత - రాజేష్, ఉప సర్పంచ్ లావణ్య - చంద్రయ్య, విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా నాయకులు సతీష్ రెడ్డి

**కడెం,జనవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో కడెం మండలం కొండుకూర్ వాసి పార్టీ సీనియర్



నేత,జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి కలిసి సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికి,శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా కడెం ప్రాజెక్టు మరమ్మతుల పనులు చేసినందుకు ధన్యవాదములు తెలిపారు.కడెం ప్రాజెక్ట్ కు మరమ్మతులు చేయడం ద్వారా ఆయకట్టు సస్యశ్యామలం అవుతుందని కృతజ్ఞతలు తెలిపారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ లను ఆవిష్కరించిన ఎమ్మార్వో, ఎంపీడీవో

**సారంగాపూర్,జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

సంచలన వార్తలతో,పత్రికా రంగంలో తనదైన ముద్ర వేస్తున్న సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్లను సారంగాపూర్ మండల ఎమ్మార్వో సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు,శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రవీందర్,రెవెన్యూ ఆర్ఐ వెంకట నర్సయ్య,సర్వేయర్





యోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మల్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**మంచిర్యాల టౌన్, జనవరి 17,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణంలోని కార్మల్ పాఠశాలలో ముగ్గుల పోటీలు శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సరోపియా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిస్టర్



సరోపియా మాట్లాడుతూ బాల్యం నుండే సృజనత్మాకత పెంపోందిచుకోవాలన్నారు.ముగ్గుల పోటీలో పిల్లలు తమ ఊహాశక్తికి మెరుగుపెడుతున్నారన్నారు.పిల్లలు వేసిన ముగ్గులు ప్రేక్షకులును ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సీమ, సిస్టర్ సోపియా, తదితరులు పాలుగోన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థి

**బెల్లంపల్లి, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ బెల్లంపల్లిలో 9వ తరగతి చదువుతున్న ఎలకటూరి రోహిత్ డిసెంబర్ 5,6,7 తేదీల్లో తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలలో అదిలాబాద్ జిల్లా జట్టు నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచి



జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ ఆకిడి విజయసాగర్ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. అదేవిధంగా మంచిర్యాల్ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ ఎండి యాకుబ్ విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ తన్నీరు గోపి, సీనియర్ ఉపాధ్యాయులు దశరథం, కొండల్ రావు విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా డి సి ఓ రమా కళ్యాణి జాతీయస్థాయి అండర్ 14 క్రికెట్‌కి సెలెక్ట్ అయిన రోహిత్‌కి అభినందనలు తెలుపుతూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ నెల 19వ తారీకు నుంచి రాజస్థాన్ రాష్ట్రంలోని సికార్ జిల్లా చూరు పట్టణంలో జాతీయస్థాయి పోటీలు ప్రారంభం అవుతాయని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాల నుంచి జాతీయస్థాయి అండర్ 14 క్రికెట్లో ఎంపిక అవడం అంటే మాకు దక్కిన గొప్ప గౌరవం అని భావిస్తున్నానని, అదే విధంగా క్రమశిక్షణతో పట్టుదలతో శిక్షణ ప్రారంభిస్తే విద్యార్థులు తమ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఇది మంచి ఉదాహరణ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్ మరియు ముత్యకుర్తి రాజశేఖర్ విద్యార్థిని అభినందించి ఆల్ ద బెస్ట్ చెప్పారు.

# పంచాయతీలలోని కళాకారులచే ఆన్లైన్ నమోదు చేయించాలి


**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో అధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ,ఆయా గ్రామాల్లో ఉన్న కళాకారులను గుర్తించి, వారు ఏ రంగంలో అధిక ప్రాధాన్యత కలిగి ఉన్నారో , వారిచే ఈ నెల 26 వరకు జరుగు రాష్ట్రస్థాయి జాతీయ సాంస్కృతిక మ్యాపింగ్ మిషన్ కార్యక్రమలకు ఆన్లైన్ నమోదు కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఆయా గ్రామాలలో ఉన్న గంగిరెద్దులు, గుస్సాడీలు, బుర్రకథ, వెదురుతో తయారు చేసిన బుట్టలు తదితర కళాజాత రంగాలలో ప్రసిద్ధి చెందిన వారిచే గ్రామ సభలో చర్చించాలని జిల్లా పంచాయతీ అధికారి చరవాణిలో పంచాయతీ కార్యదర్శులకు వివరించడం జరిగింది అని అన్నారు. ఇందులో ఎంపీడీవో రమాకాంత్ ఎంపీఓ చిట్యాల రత్నాకర్ రావు ఇతర అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కు పేదలకు వరం... ఆడే గజేందర్

**నేరడిగొండ. సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సిరిచల్మా గ్రామానికి చెందిన చేరుకు రాజశేకర్‌కు రూ 24000 వేల సిఎం సహాయ నిది చెక్కును బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అందజేశారు. ఈసందర్బంగా ఆడే గజేందర్ మాట్లాడుతు సిఎం సహాయనిది పేదలకు వరమని అన్నారు.ఈకార్యక్రమంలో బోథ్ నియోజకవర్గయూత్ అధ్యక్షులు బద్దం పోతరెడ్డి, సీనియర్ నాయకులు ఖాజా బాయ్, రమేష్, సురేష్, దినేష్, కళ్యాణి, దాన్ రాజ్, విజయ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## మైనర్లు వాహనాలు నడపవద్దు:ఎస్సై సాయికిరణ్

**కడెం,సూర్య మేజర్ న్యూస్:**

మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపవద్దని కడెం ఎస్సై సాయి కిరణ్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా కడెం మండలంలోని అంబర్పేట్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో





విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు ఎస్సై రైటింగ్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది విశాల్, శాకీర్,ఉపాధ్యాయులు ఉన్నారు.

## రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరేడిగొండ,జనవరి17,సూర్య మేజర్ న్యూస్ :**

ఇచ్చోడ మండలంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో కీర్తిశేషులు శ్రీధర్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన రక్త దాన శిబిరం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. యువకులకు ఆదర్శంగా



మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గెరిజన ప్రాంతాల్లో రక్త దానలా శాతాన్ని పెంచడానికి మొదట ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువతి యువకులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభినందించారు. కీర్తిశేషులు సురుకంటి శ్రీధర్ రెడ్డి గిరిజన విద్యార్థులకు న్యాయమైన విద్యా అందించాలన్న సంకల్పంతో ఏర్పాటు చేశారని అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలకు ఇదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ గ్రామీణ యువతకు ప్రోత్సాహం

**తిర్యాని, సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడాజ్యోతి ఎమ్మెల్యే కోవలక్ష్మి తో కలిసి ఎంపీడీఓ మల్లేష్ వెలిగించారు. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ నుండి కొమురం భీమ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీఓ మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు యువ క్రీడలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు పల్లె ప్రతిభను గుర్తించడం లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రతిభ వంతులైన క్రీడలను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే సీఎం లక్ష్యమని వారన్నారు 2036లో తెలంగాణలో గర్వకారణంగా నిలిచే క్రీడలను తయారు చేసే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది అని అన్నారు గ్రామపంచాయతి స్థాయిలో జనవరి 17 నుంచి 22 వరకు, మండల స్థాయిలో 28 నుంచి 31 వరకు జిల్లాస్థాయిలో ఫిబ్రవరి 9 నుంచి 12 వరకు రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 20 నుంచి 23 వరకు గ్రామస్థాయిలో విజేతలు మండల స్థాయికి వచ్చి అసెంబ్లీ నియోజక వర్గం జిల్లా స్థాయి వరకు ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎఱ వెంకటేష్ క్రీడ సంఘాల నాయకులు, పీఈటీలు,పిజికల్ డైరెక్టర్లు కార్యదర్శులు గ్రామీణ యువత పాల్గొన్నారు.




# టీఎన్జీవో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**మంచిర్యాలటౌన్,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా డైరీ, క్యాలెండరు హైదరాబాద్ టీఎన్జీవో భవన్ లో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ,క్యాలెండర్ టీఎన్జీవో కేంద్ర సంఘం నాయకులు ముఖ్య అతిథులు గా ఆవిష్కరణ చేయడం చాలా సంతోషమని అన్నారు. ఉద్యోగులకు రావలసిన పిఆర్ సి,డిఏలు,బకాయిలు త్వరగా ఇప్పియాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో మంచిర్యాల కార్పొరేషన్ ఆయన సందర్భంగా 17% హెచ్ఆర్ఏ ఇప్పించాలని అన్నారు. జిల్లాలో లక్షెట్టిపేట,బెల్లంపల్లి యూనిట్లకు స్థలము, భవన నిర్మాణం కొరకు నిధులు ఇప్పించాలని కోరారు. టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం



జగదీశ్వర్ మాట్లాడుతూ టీఎన్జీవో మంచిర్యాల జిల్లా క్యాలెండర్, డైరీ చాలా బ్రహ్మాండంగా తయారు చేశారని, ఇందులో పొందుపరిచిన ప్రతి అంశము ఉద్యోగులకు విధి నిర్వహణలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మంచిర్యాల జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, మంచిర్యాల జిల్లాలోని అన్ని సమస్యలను పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్యదర్శి భూముల రామ్మోహన,ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం హుస్సేనీ, టీఎన్జీవో కేంద్ర సంఘం కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు , టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కోశాధికారి సతీష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్ తిరుపతి, అంజయ్య కేజియా రాణి, సంయుక్త కార్యదర్శి సునీత, రవి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్,ప్రశాంత్, లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కుమార్, మోసిన్,తదితరులు పాల్గొన్నారు.

## జంగో -లింగో ఆలయంలో అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రత్యేక పూజలు

**తిర్యాని,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలోని గడలపల్లి గ్రామపంచాయతీలో గల జైజాంగో–




జైలింగో ఆలయంలో అసిఫాబాద్ ఎమ్మెల్యేకోవా లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఒకప్పుడు పాండవులు వనవాసం ఉన్న ప్రాంతంగా ప్రకృతి ప్రసిద్ధమైన పావన్ మడుగు ను పర్యాటక ప్రాంతంగా చేస్తున్నందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నిధులతో అభివృద్ధికి బాటలు వేస్తామని ఆదివాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తిర్యాణి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు హన్మండ్ల జగదీష్ స్థానిక సర్పంచ్ పూజ దర్బర్,ఆత్రం శంకరమ్మ జాతీయ నాయకుడు సిడాం ఆర్జు మాస్టర్ కార్య నిర్వహణ అధ్యక్షులు మడావి గుణవంత్ రావు జిల్లా మేడి కుర్సెంగా మోతిరాశీ మాజీ ఎంపీపీ మర్స్ కొల శ్రీదేవి మాజీ జడ్పీటీసీ వేడ్మా కమల బాయి ఆత్రం చంద్రశేఖర్ మాజీ పిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, సర్పంచ్ లు వేడ్మా నరేష్ పోయం రేణుక నైతం మంగు రాద బాయి గిన్నెదారి సర్మేడి అడ తాను మహిళా నాయకులు మర్స్ కొల కమల బాయి ఆత్రం సంతోష్ గ్రామ పటేల్ దుర్వ చిత్రు కుడ్మేత జైవంత్ రావు మహిళలు ప్రజలు యూవత క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొలువు సాధించిన యువకునికి సన్మానం

**పెంచికల్ పేట,జనవరి17,సూర్య మేజర్ న్యూస్ :**

పోతపల్లి గ్రామ పంచాయతీకి చెందిన యువకుడు ఎల్కరి రాజశేఖర్ సీఐఎస్ఎఫ్లో ఎంపికైన సందర్భంగా శనివారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. సర్పంచ్ దుర్గం పోషన్న, పాలక వర్గ సభ్యులు, గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాజశేఖర్ తల్లిదండ్రులైన ఎల్కరి గోపాల్, శంకరమ్మలను శాలువాతో సత్కరించారు. ఈ ఈ సందర్భంగా సర్పంచ్ పోషన్న మాట్లాడుతూ "గ్రామం నుంచి మొదటిసారి ప్రభుత్వ కొలువు సాధించిన రాజశేఖర్ను ఆదర్శంగా తీసుకుని, మరిన్ని విజయాలు సాధించాలి. గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్నయ్య,కార్యదర్శి రాకేష్, ఉపాధ్యాయులు,యువకులు, గ్రామస్తులు ఇందులో పాల్గొన్నారు.



## పెంచికల్ పేట్లో సీఎం కప్ 2026 క్రీడా ర్యాలీ ప్రారంభం

**పెంచికల్ పేట,జనవరి17,సూర్య మేజర్ న్యూస్ :**




తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడా పోటీల ర్యాలిని తహసీల్దార్ తిరుపతి, ఎంపీడీఓ ఆల్బర్ట్, సబ్–ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్లు ప్రారంభించారు. ఈ క్రీడల్లో యువత పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించుకోవాలని గ్రామీణ క్రీడాకారులను తహసీల్దార్ తిరుపతి ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలుగొంటూ, యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి ఇది మంచి అవకాశమని ఎంపీడీఓ ఆల్బర్ట్ తెలిపారు. గ్రామ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రోత్సహిస్తామని ఎస్ఐ అనిల్ కుమార్ వివరించారు. ఈ పోటీలు గ్రామ స్థాయిలో ఈ నెల 17 నుంచి 22 వరకు, మండల స్థాయిలో 28 నుంచి 31 వరకు జరుగనున్నాయని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి, సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాల మహానాడు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ ఐ అనిల్ కుమార్

**పెంచికల్ పేట,జనవరి17,సూర్య మేజర్ న్యూస్ :**

మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దుంద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పెంచికల్ పేట్ ఎస్సై అనిల్ కుమార్ చేతుల మీదుగా మాల మహానాడు నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ వైస్ ప్రసిడెంట్,మండల అధ్యక్షులు పల్లెం పురుషోత్తం,ప్రధాన కార్యదర్శి మేకల హన్మంత్, నాయకులు గుండయ్య,శ్రీనివాస్,సుధాకర్, కృష్ణ,బాబ్బేరా చంద్రు, బొట్టుపల్లి హరీష్, తిరుపతి,లింగన్న, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెంచికలపేట్‌లో క్రీడా, విద్యాభివృద్ధికి ఎమ్మెల్సీ దండే విఠల్ హామీ

**పెంచికలపేట్,జనవరి17,సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలో క్రీడలకు ప్రోత్సాహం, మెరుగైన విద్యాసౌకర్యాల కల్పనకు ఎమ్మెల్సీ దండే విఠల్ పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. శనివారం మండల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, క్రీడాకారులు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కీలక విషయాలు అడగగా మండల కేంద్రంలో యువత కోసం క్రికెట్ మినీ స్టేడియం, విద్యార్థులకు అన్ని వసతులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. మారుమూల ప్రాంతంలో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ,సరైన వేదిక లేక వెనుకబడుతున్నారని వివరించారు.విన్నపాలపై ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి, విద్య, క్రీడలు సమాజ అభివృద్ధికి రెండు కళ్ల వంటివని



పేర్కొన్నారు. మినీ స్టేడియం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని, ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి నిధుల మంజూరుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.హామీకి కృతజ్ఞత చెప్పుకుని మండల నాయకులు ఎమ్మెల్సీని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో

## రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

**భైంసా టౌన్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్:**

బైంసా పట్టణం పులేనగర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ సుభద్ర నిలయం పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై బైంసా సిఐ టి.సాయికుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోడ్డు నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని,ట్రాఫిక్



నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించాలో తెలిపారు.అనంతరం విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన పై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ తోపాటు ఎస్సై,ఏఎస్ఐ,పాఠశాల హెచ్ఎం దేవేందర్,అకాడమిక్ ఇంచార్జ్ ఎస్.పోతన్న,విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో రిజర్వేషన్ ఖరారు

**రామకృష్ణాపూర్, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలలో జరగనున్న ఎలక్షన్లలో రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి ఇందులో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్మన్ పదవికి బీసీ జనరల్ మహిళకు ఖరారు కాగా ఉన్న 22 వార్డులకు ఎస్టి- 1, ఎస్సీ - 7, బిసి - 3, అన్ రిజర్వుడ్ - 11, మొత్తం 22 వార్డులు కాగా అందులో 11 మహిళలకు కేటాయించారు. వార్డుల వారీగా ఈ విధంగా ఉన్నాయి.1 జనరల్, 2 జనరల్ మహిళ, 3 ఎస్సీ మహిళ, 4 ఎస్సీ జనరల్, 5 జనరల్ మహిళ, 6 ఎస్సీ జనరల్, 7 బీసీ జనరల్, 8 ఎస్టి జనరల్, 9 జనరల్, 10 జనరల్, 11 జనరల్, 12 జనరల్ మహిళ, 13 జనరల్ మహిళ, 14 ఎస్సీ జనరల్, 15 జనరల్ మహిళ, 16 ఎస్సీ జనరల్, 17 ఎస్సీ మహిళ, 18 జనరల్ మహిళ,19 జనరల్ మహిళ, 20 బీసీ జనరల్, 21 ఎస్సీ మహిళ, 22 బీసీ మహిళ గా ఖరారయ్యాయి.

## సీఎం కప్ పోటీలను విజయవంతం చేయండి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని మండల ఎంపిడిఓ రమాకాంత్ పిలుపునిచ్చారు. శనివారం నాడు ఎంపీడీవో సమావేశ మందిరంలో సీఎం కప్ పోటీల నిర్వహణపై సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. త్వరలో జరగనున్న క్లస్టర్ స్థాయి పోటీలను గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులతో సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని పంచాయతీ సెక్రెటరీలను ఆయన కోరారు. పోటీలను మండలంలోని రాజురా , బిర్నంది , సత్తనపల్లి మస్కాపూర్, పాత ఎల్లపూర్ క్లస్టర్‌ల వారిగా కబడ్డీ, కో కో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే ఈ పోటీలో పాల్గొనుటకు అర్హులు అని తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి సంధ్యా రాణి , పి.ఈ.టి లు , వివిధ గ్రామపంచాయతీల సెక్రటరీలు, హాజరయ్యారు.



### సీఎం సహాయ నిధి చెక్కులను

## అందజేసిన బీజేపీ నాయకులు

**పెంచికలపేట్,జనవరి17,సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన ఎల్లూరి పద్మ కి 48,000 రూపాయలు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కును బీజేపీ నాయకులు అందజేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ



అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కును దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు నేరుగా అందజేయాలని "సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు ఈ చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుకుడే రాజేష్ మరియు సర్పంచ్ చప్పిడి రవి, చప్పిడి సత్తన్న, డోకే నారాయణ, సిరిపురం భీమయ్య, పాగిడి అనంతరావు, సామర రాములు,సంతోష్ ,సంజీవ్ ,బోరం శ్రీకాంత్, దుర్గం శోభన్, నాయకులు పాల్గొన్నారు.

# శివాలయం

## నూతన కమిటీ ఎన్నికలు

**సిరికొండ, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శివాలయం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బోడ్డు దత్తు, అధ్యక్షుడిగా ముత్యపు శివశంకర్, ఉపాధ్యక్షుడిగా తోకల చందును ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఉయిక కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శిగా తాల్లి శ్రీనివాస్, కోశాధికారిగా పెంట గంగాధర్, ప్రచార కార్యదర్శిగా గుగ్గిలం స్వామి నియమితులయ్యారు. అదనంగా కత్తెర్ల తిరుపతి, బొడ్డు నవీన్‌లను కమిటీ సభ్యులుగా సెలెక్ట్ చేశారు. సలహాదారులుగా సాయిని స్వామి, ఇరగదిండ్ల ఎల్లన్న, దొండె సోమనాథ్, అప్పా, ఎగ్గిడి మోహన్‌లను ఏకగ్రీవంగా ప్రకటించారు. అనంతరం ఎన్నికైన కమిటీ సభ్యులను గ్రామస్తులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో శివాలయం సభ్యులు గోర్భండ్ సందీప్, గర్షకుర్తి సురేష్, బోడ్డు రావి, కంచం లక్ష్మణ్, గంజా ఆనంద్, గురుమూర్తి, దయాకర్, సంజీవ్, రాజేష్, అశోక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



### అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా

## చర్యలు తీసుకోవాలి

**సారంగాపూర్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 1038లో అక్రమ నిర్మాణాలు




చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసిల్దార్ సంధ్యారాణికి,మనోహర్,సుధాకర్ అనే వ్యక్తులు శనివారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 1038 లో తమకు ఒక ఎకరం 19 గుంటల భూమి ఉందని,తమ భూమిలో కొందరు వ్యక్తులు అనుమతి లేకుండా,అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్నారని,ఇదివరకే కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేయ్యగా,తము కోర్టును ఆశ్రయించగా కోర్టు స్టే విధించిందని, తమ భూమిలో అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని,తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించినట్లుగా తెలిపారు.

### సకాలంలో సరైన ఆంకాలజీ చికిత్స చేసి

## (ఆక్యూట్ మైలోయిడ్ లుకీమియా)

### రోగి ప్రాణాలను కాపాడిన మలక్‌పేట్ యశోదా

## హాస్పిటల్ వైద్యబృందం.

**నిర్మల్ ప్రతినిధి జనవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

ఆక్యూట్ మైలోయిడ్ లుకీమియా (ఏ ఎం ఎల్) అనేది రక్త క్యాన్సర్‌లో ఒక రకం. ఇది ఎముక మజ్జలో (బోన్ మ్యారో) ప్రారంభమవుతుంది, అక్కడ కొత్త రక్తకణాలు తయారవుతాయి. ఈ వ్యాధిలో, ఎముక మజ్జలో అసాధారణమైన తెల్ల రక్తకణాలు వేగంగా పెరిగి, ఆరోగ్యకరమైన కణాలను అణచివేస్తాయి. దీని వల్ల శరీరం తగినంత ఎర్ర రక్తకణాలు (ఆక్సిజన్‌ను మోసే కణాలు), ప్లేట్‌లెట్లు (రక్తస్రావాన్ని ఆపే కణాలు), ఆరోగ్యకరమైన తెల్ల రక్తకణాలు (ఇన్ఫెక్షన్లను




ఎదుర్కొనే కణాలు) తయారు చేయలేకపోతుంది. ఫలితంగా రోగి బలహీనత, పదేపదే జ్వరం, ఇన్ఫెక్షన్లు, రక్తస్రావం లేదా సులభంగా గాయాలు కావడం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. ఏ ఎం ఎల్ చాలా వేగంగా --- కొన్ని రోజులు లేదా వారాల్లోనే --- ప్రాణాపాయకర స్థితికి చేరుతుంది. చికిత్స ఆలస్యం అయితే, ఈ అసాధారణ కణాలు రక్తం ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, నియంత్రించలేని రక్తస్రావం, లేదా అవయవ వైఫల్యం కలిగించవచ్చు. అందుకే వైద్యులు తక్షణ నిర్ధారణ, దూకుడైన కీమోథెరపీని అత్యవసరంగా సూచిస్తారు.యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్‌లోని నిపుణులైన ఆంకాలజీ బృందం, డా. రోహిత్ రెడ్డి (కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్) ఆధ్వర్యంలో, ఏ ఎం ఎల్ తో బాధపడుతున్న 34 ఏళ్ల రోగిని విజయవంతంగా చికిత్స చేసింది. ఇండక్షన్ కీమోథెరపీ, కన్సాలిడేషన్ సైకిల్స్, మరియు ఆధునిక సపోర్టివ్ కేర్ ద్వారా ఫెబ్రైల్ న్యూట్రోపీనియా, థ్రాంబోసైటోపీనియా వంటి క్లిష్టతలున్నప్పటికీ రోగి ప్రాణాలను కాపాడింది.అత్యాధునిక ఆంకాలజీ మౌలిక సదుపాయాలు, ఆధునిక నిర్ధారణ సాంకేతికత, అనుభవజ్ఞులైన మెడికల్ ఆంకాలజీ బృందాలు, మరియు 24/7 క్రిటికల్ కేర్ సేవలు మలక్ పేట్ విభాగంతోపాటుగా మొత్తంగా యశోదా ఆసుపత్రి శాఖలన్నింటిలోనూ ఉన్నాయని, ఏ ఎం ఎల్ వంటి అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయకరమైన రక్త క్యాన్సర్ కేసులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సకాలంలో కీమోథెరపీ ప్రోటోకాల్స్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, రక్త మార్పిడిసదుపాయాలు, నిరంతర పర్యవేక్షణ కీలకమని యశోదా సూపర్స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు - ఎ. వాసుకిరణ్ రెడ్డి -- 97057 71230 / 99499 98378.అని తెలిపారు.

# కార్మికులను పట్టించుకోని గుర్తింపు, రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘాలు

**- మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీనీ నెరవేర్చని గుర్తింపు సంఘాలు**

**- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**

**మందమర్రి, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చని గుర్తింపు సంఘం ఏఐటియుసి, రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టియుసి సంఘాలు యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులను పట్టించుకోవడం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు లు విమర్శించారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో నేడు, రేపు రెండు రోజుల పాటు జరగనున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ (సిఐటియు) 17వ రాష్ట్ర మహాసభలలో రాబోయే మూడు సంవత్సరాల కాలంలో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అనుసరించే విధివిధానాలపై చర్చించడం జరుగుతుందని, ఈ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా బొగ్గు బ్లాగుల ప్రైవేటుకరణ పుణ్యమా అని సింగరేణిలో నూతన బ్లాగులు




ఏర్పాటు కాకపోవడంతో సింగరేణి సంస్థ మనుగడ ప్రమాదకరంగా మారిందన్నారు. సింగరేణి ప్రాంతాల అభివృద్ధిని పట్టించుకోకుండా కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ నిధులను అప్పనంగా ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. సింగరేణి సంస్థ ఆదాయాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు, ఫుట్ బాల్ మ్యాచ్ లకు కేటాయిస్తూ సింగరేణిని రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎంగా వాడుకుంటుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం 48 వేల కోట్ల రూపాయలు సింగరేణికి బకాయి పడిందని వాటిని సింగరేణి యాజమాన్యం వసూలు చేసుకోకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కార్మికుల సొంతింటి కళ పరిష్కారం కాక కలగానే మిగిలిందని, ఇన్కమ్ టాక్స్ మాఫీ, కోల్ ఇండియా మాదిరిగా అలవెన్సులపై ఐటీ నీ సింగరేణి యాజమాన్యమే భరించాలనే డిమాండ్లు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఏఐటీసీ ఐఎన్టీసీలు ఇచ్చిన మేనిఫెస్టోలో ఏ ఒక్కటి అమలు చేసిన పాపాన పోలేదని వారు తీవ్రంగా విరుచుకుపడ్డారు. మరో 40 సంవత్సరాలు గుర్తింపు సంఘంగా అవకాశం ఇచ్చినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించే సత్తా రెండు సంఘాలకు లేదని వారు స్పష్టం చేశారు. కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కార్మిక వర్గం తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు. కార్మిక సంఘాలు ఐక్య పోరాటాల తోనే సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. మహాసభలను కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జడల ప్రవీణ్, నామని సురేష్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జోరుక వెంకటేష్, అన్ని గనుల పిట్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయి గల్ఫ్‌లో గోస పడుతున్న ఆదివాసీ సోదరుడు బద్ది శివను స్వదేశానికి రప్పించి మరోసారి మానవత్వం చాటుకున్న భూక్యా జాన్సన్ నాయక్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** ఉట్నూర్ మండలం లక్కారం గ్రామానికి చెందిన ఆదివాసీ సోదరుడు బద్ది శివ ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశానికి వెళ్లగా, అక్కడ మతిస్థిమితం కోల్పోయి దారి తప్పి తిరుగుతుండగా ఈ క్రమంలోనే శివ పాస్‌పోర్ట్ కూడా సీజ్ కావడంతో అనేక నెలలుగా అక్కడే మతిస్థిమితం లేక అనాథలా తిరుగుతూ ఉండగా విషయన్ని ఉట్నూర్ మండల మాజీ ఎంపిపి పంద్ర జైవంత్ రావు ద్వారా కుటుంబసభ్యులు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ లిభూక్యా జాన్సన్ నాయక్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన జాన్సన్ నాయక్,మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహాయ సహకారాలతో మరియు అక్కడి స్థానిక మిత్రులు , దుబాయ్‌లోని ఉన్నతాధికారుల సహకారంతో బద్ది శివను గుర్తించి దుబాయ్‌లోని ప్రవేట్ ఆసుపత్రిలో ప్రాథమికంగా చికిత్స అందించి,అనంతరం దుబాయ్ పోలీసులు విధించిన రుసుమును చెల్లించి, అక్కడి న్యాయవాదుల సహాయంతో బండి శివపాస్‌పోర్ట్‌ను తిరిగి ఇప్పించడంతో పాటు, స్వంత ఖర్చులతో దుబాయ్ నుంచి స్వదేశానికి వచ్చే ప్రయాణ ఖర్చులను కూడా భరించి,ఆయన్ను సురక్షితంగా స్వదేశానికి రప్పించారు.ఈ సందర్భంగా బద్ది శివ కుటుంబసభ్యులు భూక్యా జాన్సన్ నాయక్‌కి, కేటీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## సత్తెనపల్లి గ్రామంలో వారసంత ప్రారంభం

**ఖానాపూర్,సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో శనివారం వారసంతను అధికారికంగా ప్రారంభించారు. పలు గ్రామాలకు మధ్యలో సౌకర్యవంతమైన ప్రాంతంగా ఉన్న సత్తెనపల్లిలో వారసంత ఏర్పాటు కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో మేలు చేకూరనుంది.ఇప్పటి వరకు కూరగాయలు, నిత్యావసర వస్తువుల కొనుగోళ్ల కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా, సత్తెనపల్లిలోనే వారసంత ప్రారంభం కావడంతో సేవ్య నాయక్ తండా, తర్లపాడు, ఎల్లాపూర్, గోసంపల్లి తదితర గ్రామాల ప్రజలకు దూర ప్రయాణం తప్పనుంది. అందుబాటులోనే అన్ని రకాల కూరగాయలు, సరుకులు లభించనున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ విజయ్ ఆనంద్, ఉప సర్పంచ్ చైతన్య లక్ష్మణ్, వార్డు సభ్యులు, పోశెట్టి, వీరయ్య, నరేష్, ఇబ్రం నాయక్, రజిత రమేష్, శివకుమార్, రమేష్, రవీందర్, సునీత నరేష్, పాలకవర్గాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. గ్రామాభివృద్ధి దిశగా తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. వారసంత ద్వారా గ్రామ ఆర్థికాభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సాంప్రదాయాలు మన అస్తిత్వానికి అద్దం పట్టేవి

**- మాజీ ఎంపీ, రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు**

**సిరికొండ, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

జనజాతి పూజా విధానాలు, సంప్రదాయాలు మన అస్తిత్వానికి అద్దం పట్టేవి. వాటిని కాపాడుకోవడం ప్రతి భక్తుని బాధ్యతని మాజీ ఎంపీ, రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావ్ పేర్కొన్నారు. సిరికొండ మండల లోని వాయిపేట గ్రామంలో శనివారం శంభూ మహారాజ్




మార్గదర్శకత్వంలో జంగు బాయి దీక్ష స్వాములకు నిర్వహించిన యాగ-- పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమన్వయంతో చేసే యాగాలు ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, దీక్ష స్వాముల సేవాభావం ప్రశంసనీయమన్నారు.గ్రామానికి చేరుకున్న బాపూరావును దీక్ష స్వాములు ఘనంగా ఆతిథ్యం పలికారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి ద్వజస్థంభాన్ని ఆవిష్కరించారు. తర్వాత గ్రామంలో జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను సందర్శించి క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడలు యువ శక్తిని సానుకూల దిశలో నడిపిస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడావేదికలు పెరగాలని సూచించారు.తరువాత ఆయన చేతుల మీదుగా నాగోబా సిడిని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సెద్మకి ఆనంద్‌రావు, మండల అధ్యక్షుడు కుమరం యాదవ్ రావు, కోశాధికారి అర్కా శేషరావు, మాజీ జెడ్పిటిసి కుంర రఘురాం, మాజీ ఎంపిటిసి పెందూర్ మారుతీ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత కరెంటు పత్రాలను శ్యాంపూర్ సర్పంచ్ పంపిణీ

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** శ్యాంపూర్ గ్రామం లో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహ జ్యోతి పథకం కార్యక్రమం లో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ పొందుతున్న లబ్ధిదారులకు ఈ నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ కానుకగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క పంపించిన ఈ పత్రాలను శ్యాంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గారులే దీపక్ ఆధ్వర్యంలో విద్యుత్ విద్యుత్ శాఖ అధికారులు ఎస్ ఎల్ఐ శివకుమార్ లైన్ మ్యాన్ వెంకటేష్ , శంకర్ సమక్షంలో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాకూరి రాములు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సభ్యుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అక్షయ్ కుమార్

**జన్నారం, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామపంచాయతీ రెండవ వార్డ్ సభ్యుడైన మేకల అక్షయ్ కుమార్ ను సభ్యుల సమక్షంలో శనివారం హైదరాబాదులో నియమించారు. వార్డు సభ్యుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నవీన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు జక్కని పరందాములు నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు అక్షయ్ కుమార్ తెలిపారు. వార్డు సభ్యుల ఫోరం బలోపేతానికి, ఫోరమ్ డిమాండ్ ల సాధనకు, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మేకల అక్షయ్ కుమార్ ను రాష్ట్ర అధ్యక్షులు పరంధాములు కోరారు. ఈ సందర్భంగా మేకల అక్షయ్ కుమార్ ను సన్మానించి, నియామక పత్రాలు అందజేశారు.

## భారత నేవీలో సిరికొండ యువకుడు

**సిరికొండ, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్:** సిరికొండ మండల కేంద్రానికి చెందిన దోండే అన్నపూర్ణ సోమనాథ్ కుమారుడు దోండే సాయినాథ్ ఇటీవల భారత నేవీలో ఎస్ ఎస్ ఆర్ (సీనియర్ సెకండరీ రిక్రూట్మెంట్) ఉద్యోగం సాధించాడని కుటుంబసభ్యులు తెలిపారు. సాయినాథ్ చిన్ననాటి నుండి కృషి, నిబద్ధతతో తన లక్ష్యాలను సాధించడంలో నిబద్ధత చూపించారని, ఈ ఘనత గ్రామ యువతకు ప్రతిభను గుర్తించడానికి ప్రేరణగా మారిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటన గ్రామ ప్రజలలో ఉత్సాహం, గర్వాన్ని కలిగించింది. ఈ ఎంపిక సాయినాథ్ జీవితంలో కొత్త అధ్యాయానికి ఆవిష్కారం, అలాగే సిరికొండకు గర్వకారణమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## గమ్యస్థానాలకు చేరడమే మనందరి లక్ష్యం

**శ్రీరాంపూర్, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ఆర్పి 3 వీటీసీ వద్ద శనివారం రోడ్ భద్రత అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఇన్స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే మనందరి లక్ష్యంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలతో పాటు హెల్మెట్ ప్రాదాన్యతపై అవగాహన కల్పించాలరు. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడమే ప్రధాన కారణరమవుతోందని, హత్యలు కన్నా రోడ్డు ప్రమాదాల కారణంగా మరణించిన వారి సంఖ్య అధికమని. పోలీసులు, ప్రభుత్వాలు చర్యలు చేపడితే కొద్ది వరకు రోడ్డు ప్రమాదాలను నివారించగలం కాని వాహనదారులు తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి ట్రాఫిక్ నిబంధనలను పాటించడం అవలంబిస్తే పూర్తిస్థాయిలో జరిగే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టగలమని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపటం కారణంగా వాహదారునితో పాటు ఇతరులు సైతం రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని. ప్రతి వాహన దారుడు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని, కారు నడిపే సమయంలో సీట్ బెల్ట్ ధరించడంతో ఇతర ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా ఇండ్లకు చేరుకోవాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్,పోలీస్ సిబ్బంది, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

